ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, డిసెంబర్ 20, 2025 పేజీలు: 8


## జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలను
# విజయవంతం చేయాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు యువత, విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 20. (ప్రజాజ్యోతి) రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, రోడ్లు %డ% భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సమావేశానికి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ నియమాల అమలు, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, తక్షణ సవరణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల 4వ తేదీన రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సంబంధిత శాఖల ఉన్నతాధికారుల హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా చర్యలు

-మిగతా 2లో..

## పని హక్కును
# కాలరాసిన బిల్లు



**ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్. 20**

కరోనా కాలంలో పరిశ్రమలు, రవాణా, మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థే కుదేలైనప్పుడు, కేవలం 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' మాత్రమే గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టింది. అలాంటి చట్టాన్ని రద్దుపరచి, 'వీబీ జీ రామ్ జీ' బిల్లును ఆమోదించడం ప్రజల జీవించే హక్కును కాలరాయడమే 2005 నాటి 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం'(ఎంజీఎన్ ఆర్ఈజీఏ%-%ఎంజీ నరేగా)ను రద్దుపరచి, ఆ స్థానంలో తెచ్చిన 2025 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)%-%వీబీ జీ రామ్ జీ%-% బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందింది.

ఈ బిల్లుపై ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రెండు దశాబ్దాల క్రితం తెచ్చిన పాత చట్టం స్థానంలో సరి కొత్త ఆదర్శాలు, లక్ష్యాలతో ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నామని

-మిగతా 2లో..

## అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠాపై మరో ఇద్దరు కీలక
# నిందితులపై పిడి యాక్ట్

- నకిలీ కరెన్సీ చలామణిపై జిల్లా పోలీసుల కఠిన చర్యలు

ఇప్పటికే ఆరుగురిపై పిడి యాక్ట్ అమలు

- ఆర్థిక నేరాలకు చెక్ పిడి యాక్ట్ కింద ఏడాది పాటు బెయిల్ లేకుండా నిర్బంధం
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 20. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లాలో నకిలీ కరెన్సీ నోట్ల తయారీ మరియు చలామణిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో



కబ్జా చేసి ఇండ్ల వ్యాపారం అధికారులు మౌనం ఎలా?

వివరాలు 2వపేజీలో

# ప్రభుత్వభూమి కబ్జా

# పని హక్కును కాలరాసిన బిల్లు

ఎన్డీయే ప్రభుత్వం చెబుతోంది.

పాతదానికంటే ఇది అత్యంత పారదర్శక మైనదనీ, గ్రామీణ పేదలకు మరిన్ని ఎక్కువ పనిదినాలు కల్పించ డమే కాకుండా తాగు, సాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం దక్కుతుందనీ మోదీ ప్రభుత్వం చెబుతోంది. కానీ అసలు ఈ చట్టాన్ని ఎందుకు మార్చవలసి వచ్చింది?

తిండి పెట్టిన చట్టం పోయి...

నూటికి 60% మంది వ్యవసాయ రంగంపై ఆధారపడిన దేశం మనది. నూటికి 70% మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు అనేక లెక్కలు చెబుతున్నాయి. మన లాంటి దేశంలో గ్రామీణ ప్రాంతంలో ఏడాదికి 100 రోజులు హక్కుగా పని కల్పించిన చట్టం పాతది. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల కొనుగోలు శక్తి పెరిగింది, వలసలు తగ్గాయి, సంపన్నులతో పేదలు బేరమాడే శక్తి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రంలో సుమారు 25 లక్షల ఎకరాల సన్న, చిన్నకారు రైతుల భూములు అభివృద్ధి కావడమే కాకుండా పంట కాలువలు, చెరువుల పూడికలు తీయడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించింది.

అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు వచ్చిన పుడు మన లాంటి దేశంలో వాటిని తట్టుకుని నిలబడటానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం తోడ్పడింది. రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కూలీలకు ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక స్వావలంబనను, భూస్వామ్య బంధనాల నుండి స్వాతంత్ర్యాన్ని కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక, సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన చట్టాన్ని ఎటువంటి బాధ్యతలూ లేని, పరిమిత బడ్జెట్ పథకంగా మార్చివేశారు.

రాష్ట్రాల అధికారం పోయి...

ఇప్పటివరకు పని కల్పించే బాధ్యత గ్రామసభల ద్వారా రాష్ట్రా లకు ఉండేది. అన్ని అధికారాలనూ ఇకపై కేంద్రం లాగేసుకుంటుంది. 'ఎంజీ నరేగా' ప్రకారం ఏ గ్రామంలోనైనా నిరుపేదలు, రైతులు, చేతి వృత్తిదారులు పని కావాలని అడిగితే 15 రోజుల లోపల వారికి పని కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండేది.

కానీ, కొత్త బిల్లు సెక్షన్ 5(1) ప్రకారం, ఎక్కడ పని కల్పించాలో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే కల్పిస్తారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాన్ని నోటిఫై చేయలేదో ఆ ప్రాంత ప్రజలకు హక్కు ఉండదు. అంటే సార్వజనీనంగా, సార్వకాలీనంగా ఉన్న హామీని కాలరాసి ఇతర సాధారణ పథకం లాగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చేసింది.

పాత చట్టంలో డిమాండ్ చేసిన 15 రోజుల్లోపు పని కల్పించ వలసి ఉంటుంది. అలా కల్పించక పోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. కార్మికులకు ఇచ్చే వేతనాలలో 100% నిధులు కేంద్ర ప్రభుత్వానివే. కానీ కొత్త బిల్లు సెక్షన్ 4(5) ప్రకారం, కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని డిమాండును బట్టి నిధులు కాకుండా రాష్ట్రాల వారీగా నిధులు కేటాయిస్తుంది.

ఉదా: కేరళ లాంటి వామపక్ష పాలన, లేదా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఈ చట్టం ఆధారపడి ఉంటుంది. సెక్షన్ 4(6) ప్రకారం, కేటాయింపు ల్లోని మొత్తం కంటే ఎక్కువ ఖర్చుపెడితే ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలి. ఇది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం నిధులు ఇచ్చే పరిస్థితిని కల్పిస్తుంది. అంటే డిమాండ్‌ను బట్టి నిధులు ఇచ్చే పద్ధతికి బదులు, కేటాయింపులకు అనుగుణంగా డిమాండ్‌ను సర్దు బాటు చేసుకునే పరిస్థితి వస్తుంది.

జీవించే హక్కు పోయి...

పాత చట్టం ప్రకారం, కార్మికుల వేతనాలకు 100%, మెటీరి యల్‌కు 75% కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. అంటే 90:10 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. కొత్త బిల్లు ప్రకారం ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 90:10, ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో భరించాలి. 2020%-%21 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి లక్షా పదివేల కోట్లు కేటాయించింది.

ఆనాడు కేంద్రం రూ. 99 వేల కోట్లు భరిస్తే, రాష్ట్రాలు రూ. 11 వేల కోట్లు మాత్రమే భరించాయి. కానీ, ఈ బిల్లు ప్రకారం రూ. 44 వేల కోట్లు భరించాలి. దీనివల్ల రాష్ట్రాలపై భారం పడుతుంది. పేద, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు నష్టపోతాయి. నిధుల భారం పెరిగితే రాష్ట్రాలు కార్మికుల డిమాండ్‌ను నమోదు చేయకుండా తప్పించుకునే ప్రమాదం ఉంది. లక్షల కోట్లు అప్పులు తెచ్చి రోజువారీ పబ్బం గడుపుతున్న ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రం నిధులు లేవనే పేరుతో చట్టానికే మంగళం పాడే ప్రమాదం ఉంది.

పాత చట్టంలో పనుల ప్లానింగ్ గ్రామ సభల స్థాయిలో జరిగేది. కానీ, ఈ బిల్లు పనుల ప్లానింగ్‌ను కేంద్రీకృతం చేస్తోంది. దీనివల్ల పంచాయతీల అధికారాలు హరించుకుపోతాయి. నేడున్న సాంకేతిక విధానాల వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిసిందే. ఈ కొత్త బిల్లు బయోమెట్రిక్ అటెండెన్స్, జియోస్పేషియల్ టెక్నాలజీ వంటి పర్యవేక్షణ పద్ధతులను ప్రవేశపెడుతోంది. దీనివల్ల కార్మికులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా పాత చట్టం పని హక్కును కల్పించింది. కానీ ఈ బిల్లు ఆ హక్కును నిరాకరిస్తోంది. పేదరికం, నిరుద్యోగం విస్తరిస్తున్నఈ తరుణంలో ఈ బిల్లు గ్రామీణ నిరుద్యోగాన్ని మరింతగా పెంచి, వెట్టిచాకిరీ వైపు నడిపిస్తుంది. ఈ కొత్త బిల్లు సామాజిక పురోగమ నానికి కాకుండా, భూస్వామ్య సంస్కృతికి జీవం పోస్తుంది. కోట్లాది మంది పొట్టగొట్టే ఇలాంటి బిల్లుకు కూటమి ఎంపీలు మద్దతివ్వడం శోచనీయం.

## అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠాపై మరో ఇద్దరు కీలక నిందితులపై పిడి యాక్ట్

జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ఈ చర్యలలో భాగంగా, అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠాకు సంబంధించిన మరో ఇద్దరు కీలక నిందితులపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వైన్స్ షాప్‌లో రెండు నకిలీ ?500 నోట్లను వినియోగించిన ఘటనకు సంబంధించి సి ఆర్ నెంబర్.551/2025, యు ఎస్ 179, 318(4) బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా, జిల్లా పోలీసులు తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే లఖన్ కుమార్ దుబే (మధ్యప్రదేశ్), సత్యదేవ్ యాదవ్ (ఉత్తరప్రదేశ్), సౌరవ్ దే (పశ్చిమ బెంగాల్), దివాకర్ చౌదరి ఏ బ్రిజేష్ కుమార్ గుప్తా, హరి నారాయణ భగత్ ఏ సంజయ్, ఇబ్నుల్ రషీద్ అనే ఆరుగురు నిందితులపై పిడి యాక్ట్ అమలు చేయడం జరిగిందిఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు..1. మనహారన్ లహరి, తండ్రి: పాటిరామ్, నివాసం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం2. నంద్‌లాల్ జాంగ్డే, తండ్రి: లహ్రూన్, నివాసం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంపై నిందితులు ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉన్నారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను శనివారం రోజున ఇద్దరికి కామారెడ్డి టౌన్ హెచ్ ఓ నరహరి మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు అధికారులు అధికారికంగా అందజేశారు.

నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పిడి యాక్ట్ కీలకమైన చట్టం. ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక సంవత్సరం వరకు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారు. నకిలీ కరెన్సీ నేరాలను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు ఉక్కుపాదంతో వ్యవహరిస్తున్నారని, ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని జిల్లా ఎస్పి స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ,

నకిలీ నోట్ల ముఠాలు అమాయక ప్రజలను మోసం చేయడమే కాకుండా దేశ ఆర్థిక భద్రతకు ముప్పుగా మారుతాయి. ఇలాంటి ఆర్థిక నేరాలపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి సడలింపులు లేకుండా కఠిన చర్యలు తెసుకోవడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ నేరాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలి అని అన్నారు. ఆర్థిక నేరాలపై జిల్లా పోలీస్ శాఖ ఉక్కుపాదంతో వ్యవహరిస్తుందని, తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తులపై పిడి యాక్ట్‌ను కఠినంగా అమలు చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## ప్రభుత్వభూమి కబ్జా



**ఆర్మూర్,డిసెంబర్20(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ లోని కె వి ఆర్ కాలనీ లో 202 సర్వే నంబర్ హద్దులకై ఉద్యమం 202 ప్రభుత్వ భూమి కాపాడాలని ఎం ఆర్ ఓ కు వినతి పత్రాన్ని అందించారు ఆర్మూర్ పట్టణం లోని కొటార్మూర్ లోని సర్వే నంబర్ 202 లో ప్రభుత్వ భూమి ఉంది అందులో తీగల నర్సారెడ్డి అనే రియల్టర్ ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా అందులో కమర్షియల్ డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేస్తూ వ్యాపారం చేస్తున్నారు ప్రభుత్వ భూమి లో నిర్మించిన ఆ ఇండ్ల ను ప్రభుత్వం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని మిగితా భూమి లో 202 సర్వే నంబర్ హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేసిన మైలారం బాలు ఎంఆర్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి లేని ఎడల ప్రజా ఉద్యమాలతో అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఆ ఇండ్ల ను ప్రజా లకు ఉపయోగపడే విధంగా ప్రజలకోసం పని చేసే సంస్థలకు వాటిని కేటాయిస్తాం అని హెచ్చరించారు.

## జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో శాఖల మధ్య సమన్వయం తో పనిచేసి ప్రమాదాలను తగ్గించాలని రాష్ట్ర స్థాయి అధికారులు సూచించారు.

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేసేందుకు

ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతి నెల జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలని

ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలనీ మంత్రి తెలిపారు.

రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.

ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించాలని, పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు.

ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధలను ఉల్లంఘించే వారికి చలానాలు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి పై చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు.

2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు, రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై న్ బృందాల నిసిసి ద్వారాఅవగాహన , ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లువీడియోలు ,

హోర్డింగ్‌ల ద్వారా అవగాహన , కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్‌ప్లేలు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలని అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు.

చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు రూ.25 వేల ఆర్థిక సహాయం

**– ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 20. (ప్రజాజ్యోతి)**

క్రీడా రంగంలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో జిల్లా పాలన మరో కీలక ముందడుగు వేసింది. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించి కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా పరిపాలన తరపున ఒక్కో క్రీడాకారుడికి రూ.25,000 చొప్పున చెక్కులను శనివారం కలెక్టర్ తన ఛాంబర్‌లో అందజేశారు.గోతి పరశురం, కిన్నెరా ఆనంద్, మలవాత్ ఈశ్వర్ అనే ముగ్గురు అథ్లెటిక్స్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లాకు విశేష గుర్తింపును తీసుకురావడంతో జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ కష్టపడి సాధించిన ఈ విజయాలు జిల్లాలోని యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.జిల్లాకు తీసుకొచ్చిన గౌరవం అపూర్వంఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ,"జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి కామారెడ్డి జిల్లాకు మీరు తీసుకొచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. మీ విజయాలు జిల్లాలోని యువతకు ప్రేరణ. ఇదే ఉత్సాహం, పట్టుదల, కృషితో ముందుకు సాగి జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు.క్రీడల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని, వారి విజయాలను గుర్తించి ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు.క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి



జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. క్రీడా మైదానాల అభివృద్ధి, శిక్షణా సదుపాయాలు, కోచింగ్, క్రీడా సామగ్రి అందుబాటులో ఉండేలా జిల్లా పాలన నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లడమే జిల్లా పాలన లక్ష్యమని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరీ అనిల్, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన

**భిక్కనూరు డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ మరియు హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, అభ్యాసం, పౌష్టికాహార ప్రాముఖ్యతపై విద్యార్థుల తల్లిదండ్రుల తో ఉపాధ్యాయులు పౌష్టికాహార ప్రాముఖ్యతను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం ఉపయోగాలు శుభ్రత ఆరోగ్యాలవాట్ల పైన అవగాహన కల్పించారు అదేవిధంగా పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి సమతుల ఆహారం ఎంతగానో అవసరమని ఇంట్లో కూడా పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించాలని తల్లిదండ్రులకుఇంట్లో కూడా పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసనా దేవి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, ఉపాధ్యాయులు గోపికృష్ణ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అన్నారం సర్పంచ్ రవీందర్‌పై కుట్రపూరిత ఆరోపణలు

**రాజంపేట డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



రాజంపేట మండలంలోని అన్నారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రవీందర్‌పై కావాలనే కొందరు రాజకీయ దురుద్దేశంతో కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని నాయక్ ఓపోడ్ కుల సంఘ సభ్యులు తీవ్రంగా ఖండించారు. గతంలో ఎలాంటి అభ్యంతరాలు లేనప్పుడు, సర్పంచ్‌గా గెలిచిన తర్వాతే ఫేక్ సర్టిఫికెట్ అంటూ ఆరోపణలు చేయడం వెనుక ఓటమిని జీర్ణించుకోలేని వారి కక్ష సాధింపే కారణమని వారు విమర్శించారు. గత పంచాయతీ పాలకవర్గంలో ఇదే నాయక్‌పోడ్ (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన వారు వార్డు మెంబర్లుగా ఎన్నికై పాలన కొనసాగించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ, ఇప్పుడు సర్పంచ్ పదవికి ఎన్నికైన తర్వాతే వివాదాలు సృష్టించడం పూర్తిగా రాజకీయ ఉద్దేశంతోనేనని ఆరోపించారు.

2012%–%14లో పూర్తి స్థాయి విచారణ

2012 నుంచి 2014 మధ్యకాలంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, అన్నారం పరిసర గ్రామాల ప్రజలను విచారించి పూర్తి నివేదికను సమర్పించినట్లు తెలిపారు. జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 144 (1997) ప్రకారం 'ముత్యాల' ఇంటిపేరు కలిగిన వారు నాయక్‌పోడ్ (ఎస్టీ) కులానికి చెందినవారిగా అధికారికంగా గుర్తించబడ్డారని పేర్కొన్నారు. అలాగే, 2015లో అప్పటి అన్నారం గ్రామ సర్పంచ్ మేగవత్ తౌర్యా ఉమ్మడి తాడ్వాయి మండల ఎమ్మార్వోకు గ్రామ పంచాయతీ లెటర్ ప్యాడ్‌పై రాసిన లేఖలో, గత 28 ఏళ్లుగా ఈ గ్రామంలో నాయక్‌పోడ్ (ఎస్టీ) గిరిజనులు నివసిస్తున్నారని ధ్రువీకరించినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అన్నారం సర్పంచ్ రవీందర్ ప్రజా జ్యోతితో మాట్లాడుతూ,
"అన్ని ఆధారాలను పరిశీలించిన తర్వాతే ప్రభుత్వం మా కులస్థులకు నాయక్‌పోడ్ (ఎస్టీ) సర్టిఫికెట్లు జారీ చేసింది. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నన్ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి. రాజకీయ కక్ష సాధింపులు పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి" అని స్పష్టం చేశారు. చివరగా నాయక్‌పోడ్ కుల సంఘ సభ్యులు తప్పుడు ఆరోపణలను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యంగా ఎన్నికైన సర్పంచ్‌కు అండగా నిలిచి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ సౌకర్యం

**రాజంపేట డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**



రాజంపేట మండలంలోని రైతులు ఇకపై యూరియాను మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి శృతి తెలిపారు. సోమవారం నుంచి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె శనివారం తెలిపారు. యూరియా పంపిణీని మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రయోగాత్మకంగా అమలులోకి తీసుకువచ్చిందని ఆమె వివరించారు. ఇకపై రైతులు యూరియా కోసం డీలర్ల వద్ద గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేదని, తమకు అవసరమైన కోటాను ఇంటి నుంచే ముందస్తుగా బుక్ చేసుకునే వెసులుబాటు ఈ యాప్ ద్వారా కలుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని డీలర్‌తో పాటు జిల్లా పరిధిలోని ఇతర డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ లభ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పంటలకు అవసరమైన యూరియా పరిమాణాన్ని ఎంపిక చేసుకుని, తమకు అనుకూలమైన డీలర్ వద్ద నుంచే ముందుగా బుక్ చేసి కొనుగోలు చేయవచ్చన్నారు. రైతులు తమ మొబైల్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయడం ద్వారా యూరియా వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు ఆయా గ్రామాల విస్తీర్ణ వ్యవసాయ అధికారులు లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ప్రగతి అంటే ఏంటో చూపిస్తాం

**– రెండుసార్లు వార్డ్ మెంబర్ గా సేవలు**

**– ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ పదవి**

**భిక్కనూరు,డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**



భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన ఆశ రమేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా కొనసాగుతూ, గతంలో రెండు సార్లు వార్డు మెంబర్ గా చేసిన అనుభవంతో, గ్రామస్తులు తనను నమ్మి ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ హోదాను ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం బిఆర్ఎస్ మాజీ విప్ గంప గోవర్ధన్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సలహాలు సూచనలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం ఐకమత్యంతో కలిసి పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే దిశగా ఒకరికి ఒకరు సహాయము చేసుకుంటూ, పాలన అందించాలని దీనికి గ్రామస్తులు అందరూ సహకరిస్తే ప్రజా ప్రజాసేవనందించడంలో ముందు ఉంటానని తెలిపాడు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పోచారం







విశ్రాంత ఉద్యోగులకు సన్మానించిన పోచారం



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

బాన్సువాడ పట్టణం లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ పట్టణం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 27 లక్షల ఎ డబ్ల్యూ ఏ నిధులతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను ప్రారంభించారుబాన్సువాడ పట్టణం లో రిటైర్డ్ ఎంప్లాయిస్ డే సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం లో పాల్గొని రిటైర్డ్ ఉద్యోగుల ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారుబాన్సువాడ పట్టణం మీనా గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని క్రిస్టియన్ సోదర,సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రం పట్ల మక్కువ పెంచేలా






**- గణితం అంటే కష్టం కాదు ఇష్టపడేలా**

**- గణితం పట్ల ఆసక్తిని నింపుతూ బోధించాలి**

**భిక్కనూరు, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శనివారం గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పరీక్ష పత్రాలను విడుదల చేయడం జరిగింది. విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో ఉన్న ప్రతిభను వెలితి తీయడానికి పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఏడుగురు విద్యార్థిని విద్యార్థులను జిల్లాస్థాయి గణిత పోటీ పరీక్షలకు పంపించడం జరుగుతుందని విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్నా భయాన్ని పోగొట్టి, లెక్కల పట్ల వారిలో ఆసక్తిని నింపడానికి ఈ పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పోటీ పరీక్షలో నెగ్గిన విజేతలు:

ఆర్. పవిత్ర తే/మీ (జడ్పీహెచ్ఎస్) -భిక్కనూరు
వై. శ్రావణ్ ఇ/మీ (టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్) బి బిక్కనూర్
జె. లక్ష్మణ్ ఇ/మీ( టీ జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్) బి బిక్కనూర్
బి.సాయిచైతన్య ఇ/మీ( జడ్పీహెచ్ ఎస్)బస్వాపూర్
బి.జగదీష్ ఇ/మీ (జడ్పీహెచ్ఎస్) పెద్దమల్లారెడ్డి
బి. శ్రీ హర్ష ఇ/మీ (ఎం జె పి )జంగంపల్లి
ఏ.నిత్యశ్రీ ఇ/మీ( జడ్పీహెచ్ఎస్) తిప్పాపూర్

విజేతలకు మండల గణిత ఫోరం అధ్యక్షుడు వివి రమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు చదువులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, పాఠశాలల్లో ఎటువంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల సేవకై ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపాడు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**దోమకొండ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

దోమకొండ మండలకేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మరియు జెడ్పిహెచ్ఎస్ పలుగడ్డ పాఠశాలల్లో విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో “సే నో టు డ్రగ్స్ నషా ముక్త భారత్” అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలకు విజన్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ శరత్ కుమార్ హాజరై, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలవడం వల్ల ఆరోగ్యం చదువు భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని తెలిపారు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమాల్లో జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి జెడ్పిహెచ్ఎస్ పలుగడ్డ పాఠశాల ఉపాధ్యాయులు కోఆర్డినేటర్ రాజు ఉపాధ్యాయులు పోచయ్య రాజేందర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు చివరగా విద్యార్థులతో “సే నో టు డ్రగ్స్” ప్రతిజ్ఞ చేయించారు.




## భవన నిర్మాణ కార్మిక సంఘాల సదస్సు



**రామారెడ్డి డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కమిటీ బిఎన్ఆర్.కేఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అద్యర్యంలో అవగాహన సదస్సు లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయి కుమార్ తో షేకూఖమ్రుద్దీన్ లెబర్ అధికారి జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలిపేల్లీ నారాయణ, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్, కోశాధికారి శ్యామ్, మండల కమిటీ అధ్యక్షులు బింగీ ప్రసాద్, ప్రదాన కార్యదర్శి పుసలశివ, ప్రసార కార్య దర్శి ఉపల్వాయి గంగాధర్, నారాయణ, అన్నారం రాచమల్ల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ అధ్యక్షులు దేమేరవి, తదితది గ్రామాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## హాత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్




**సదాశివనగర్ డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**


సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలో భూవివాదం నేపథ్యంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడు ఒంటారి లింగారెడ్డి (52)ను అరెస్టు చేసినట్లు సధాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

నిందితుడు ప్రమాదకర ఆయుధంతో దాడి చేసి ఇద్దరికి గాయాలు చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా, ఆయనను జ్యూడిషల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతు%శీ%దని తెలిపారు.

## అవినీతికి నిలువుటద్దం ఈ అక్రమ నిర్మాణం

**భిక్కనూరు, ప్రజా జ్యోతి :**

ఎలాంటి అనుమతి లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణం అధికారుల పనితీరుకు సవాల్ గా మారింది. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో చేపడుతున్న ఓ ఇంటిపై కోర్టు ఉత్తర్వులు ఉన్నా నిర్మాణం యదేచ్ఛగా చేపడుతుండడం అధికారుల అవినీతికి అద్దం పడుతోంది. ఇల్లు లేని చోట ఇల్లున్నట్లుగా ధ్రువీకరించడంతో కొత్తగా ఇంటి నిర్మాణానికి దారితీసింది. ఇల్లు నిర్మాణం చేపడుతున్న స్థలం తమది అంటూ ఓ వ్యక్తి హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు జిల్లా అధికారులకు అందినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంటి నిర్మాణం కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడినట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రధానంగా గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, నిర్మాణాలను పర్యవేక్షించడంలో కార్యదర్శిదే కీలక పాత్ర కాగా పెద్దమల్లారెడ్డి గ్రామ కార్యదర్శి తనకేమి తెలియదన్నట్లు వ్యవహరించడం వెనుక మతలబు జగద్విదితమే. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కార్యదర్శులు, వారి పనితీరును పర్యవేక్షించే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. సోమవారం నుండి కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. పెద్దమల్లారెడ్డి గ్రామంలో కొత్త పాలకవర్గం అక్రమ నిర్మాణాలను ఎలా అరికడుతుందోనని ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.



# గ్రామపాలకులు కొలువుదీరినట్లే

## డా.పోలం సైదులు ముదిరాజ్

**రామారెడ్డి డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాస్త ఆలస్యమైన,ఎట్టకేలకు ఎన్నికల కమీషన్ పంచాయతీ ఎన్నికలను విజయంతంగా నిర్వహించింది.దాదాపు డిసెంబర్ మాసమంతా ఎన్నికలహడావుడితో గ్రామాలలోని నాయకులు నిద్ర లేని రాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేస్తూ,ధనప్రవాహంతో మద్యాన్నీ ఏరులా పారించి,అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించుకోని,మూడు విడుతలుగా డిసెంబర్ 11,14,17న ఎన్నికలు నిర్వహించి,రాష్ట్రమంతటా 12778 గ్రామాలకు 11497 గ్రామాలలో ఎన్నికలు జరిపి,వివిధ కారణాలవల్ల 26 గ్రామాలను మినహాయించిన,1205 గ్రామాలు ఏకగ్రీవంతో ఎన్నికైనవారిని కలుపుకొని 12702 గ్రామపంచాయతీలకు ప్రథమపౌరుడి నియామకాలు జరిగిపోయాయి,ఈనెల 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలు చేసి గ్రామపాలకులుగా కొలువుదీరనున్నారు.పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నప్పటికి చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే.కావున కొలువుతీరాక కక్ష్యగట్టే ధోరణితో,స్వార్థపూరిత ఆలోచనలతో ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలోనని,తమకు మద్దతివ్వని వారిపై ఏ విదంగా కక్ష్యపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికై గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటూ,ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను బాగస్వామ్యులుగా చేస్తూ ఎలాంటి కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూస్తూ,గ్రామంలోని ప్రతి ఒక్క విభాగానికి ఒక కమిటీలను నియమిస్తూ,ప్రతి సమస్యకు స్పందిస్తూ,ఎప్పటికప్పుడు పరిష్కారమార్గం వైపు అడుగులు వేస్తే,గ్రామప్రజలే అతనిని శాశ్వితంగా ఉండేవిదంగా కోరుకుంటారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే..!
ప్రతి పథకంపట్ల అవగాహన ఏర్పర్చుకుంటూ,ఆ పథకాలనుతమగ్రామంలోని పేదలు "ఎవ్వరు ఏ పథకానికి అర్హులో" వారికీ ఆ ఫలాలను అందించేందుకు కృషి చేస్తూ,గ్రామాభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.కానీ చాలా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుండి ఎలాంటి ఫలాలు వచ్చిన ముందు వారి పార్టీకార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతుంది.మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు.కానీ ఇదంతా మంచి పరిణామము కాదు .


గ్రామాలు అభివృద్ధి..!
చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుంది.గ్రామంలోని ప్రతిఒక్కరు వృద్ధిలోకి వస్తనే గ్రామం సైతం అభివృద్ధి చెందుతుంది.గ్రామాభివృద్ధి అనేదీ గ్రామ ప్రథమ పౌరిడిపై ఆధారపడి ఉంటుంది.కావున గ్రామ ప్రజలందరినీ తమ పిల్లలుగా భావించి నిస్వార్థంతో,నిజాయితితో ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా,అర్హులందరికీ ఆసరాగా వుంటూ అభివృద్ధికై పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



ముందున్న సమస్యలు :
? మరికొద్ది రోజులలో వేసవికాలం ప్రారంభం కాబోతున్నది గత సంవత్సరాలనుండి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ,ట్యాంకర్లతో నీటిని అందించడం జరిగింది.సర్పంచ్ లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలి.
? వితంతువులు,వృద్దులు,అంగ వైకల్యం కలిగిన వారికీ ప్రతి నెల పింఛన్ వచ్చే విదంగా చూసుకుంటూ,ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలిగించబడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించగావాల్సిన అవసరం వున్నది.
? రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా ? ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా ? రైతు బీమా,రైతు బందు వస్తుందా ? కల్యాణలక్ష్మి అందరికి అందుబాటులో ఉన్నదా ? వసతి గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా ? మురుగు కాలువల నిర్వహణ సక్రమంగా జరుగుతుందా ? అంగన్వాడీ,పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా ? ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ,వాక్సిన్ కు తోడ్పాటు అందిస్తున్నారా ? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు ఉన్నాయా ? వీటన్నింటినీ చూసుకోవాల్సిన భాద్యత వారిపై వున్నది.
? ప్రతి ఒక్క రైతుకు పంట లోన్లు,పంట నష్టపరిహారం అందుతున్నదో చూసుకోవాలి.
? వంద శాతం అక్షరాస్యత,జనన,మరణ నమోదులు,పచ్చదనం - పరిశు భ్రతకు సహాకరించాలి.
? బడులకు మరమ్మత్తులు,టాయిలెట్లు మరియు ప్రహరీ గోడలు,అంగన్వాడీ కేంద్రాలు,గ్రంథాలయాలు,పంచాయితీ భవనాలు,దేవాలయాలను,కల్యాణ మండపాలు నిర్మించాలి.
? చాలా గ్రామాలలో కోతులు,వీధికుక్కల బెడదలేకుండా శాశ్వత పరిష్కారమార్గాలు చేపట్టాలి.

ముగింపు...!
ప్రతి గ్రామపంచాయతీలో హాజరు రిజిస్టర్ ను ఖచ్చితంగా అమలుచేయాలి.అందులో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్స్,ఎంపీటీసీలు,కారోబార్,పంచాయతీ కార్యదర్శి,కావలికారు,ఏ ఎన్ ఎమ్ లు,ఆశ వర్కర్,ఉపాధ్యాయులు,చౌకీదార్,విద్యుత్ హెల్పర్,వెటర్నరీ అసిస్టెంట్,గ్రామ పోలీస్ అధికారు,ఫీల్డ్ అసిస్టెంట్,సుంకరులు ఐకెపి బాద్యులు, ఐకెపి యానిమేటర్స్,అంగన్వాడీ టీచర్,వాటర్ మెన్,రేషన్ డీలర్,మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తమసంతాకాన్ని నమోదుచేసి తమబాధ్యతలు నిర్వర్తిస్తూ గ్రామాభివృద్ధికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అందరు కష్టించి పనిచేసి,గ్రామాభివృద్ధికి పూనుకుంటారని ఆశిద్దాం.

# గండి వేట్, మహాదేవ్ పల్లి ఎన్నికల విజేతలకు శాలువాతో సన్మానం..



## మాజీ జెడ్ పి టి సి తానాజీ రావు

**గాంధారి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో పెద్ది కాశీరం విజయం సాధించారు. అలాగే గ్రామంలోని మొత్తం 10 వార్డులకు గాను 8 వార్డులను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా విజయం సాధించిన వార్డు సభ్యులు జస్వంత్ గౌడ్, ఉప్పు సాయిలు, అలె దేవదాస్, ఎర్రోళ్ల కాశీరం, హైదర్ బాబు, నజీర్‌తో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను బీఆర్ఎస్ హరలే మాజీ జడ్పీటీసీ తానాజీ రావు శాలువాలతో సత్కరించి అభినందించారు.అనంతరం గాంధారి మండలంలోని మాధవ్‌పల్లి గ్రామ సర్పంచ్ ఈ.కె. నాగేశ్వర్‌రావు, ఉపసర్పంచ్‌గా విజయం సాధించిన వార్డు సభ్యులను మాజీ జడ్పీటీసీ తానాజీ రావు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవ్‌పల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ గండివేట్ కార్యక్రమంలో గండివేట్ మాజీ సర్పంచ్ అబ్దుల్ ఫారుక్, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీను, సీనియర్ నాయకులు చిటికె రమేష్, దెంక బాలరాజ్, సంగెం రాజు, అయ్యల గంగారాం, భీందాస్, మాజీ కో%-%ఆప్షన్ మెంబర్ ముస్తఫా, మాజీ డైరెక్టర్ డోళ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# తిప్పరం, గుర్జల్ తాండ లో ఆలయ నిర్మాణనికి ఉదార విరాళాలు





**గాంధారి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని తిప్పరం తాండలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి గొల్లాడి తాండకు చెందిన బస్సి దౌలత్‌రాం తన వంతు సహాయంగా రూ.2,502 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి అనుగ్రహంతో పాటు శ్రీ చిన్నజియర్ స్వామి వారి మంగళాశీస్సులు దాత కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, తిప్పరం తాండ గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక నమస్సుమాంజలి తెలిపారు.అదేవిధంగా గాంధారి మండలంలోని గుర్జల్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భామన్ న్యాల్ సింగ్ రూ.51,000 విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపా కటాక్షాలు దాత కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ గుర్జల్ తాండ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారును కలిసిన నూతన సర్పంచ్ మేకల రాములు

**భిక్కనూరు, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన మేకల రాములు నూతన సర్పంచిగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేయాలో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల్ స్వామి, మాజీ సర్పంచ్ గుడిసె రాములు , కృష్ణారి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి గ్రామ అభివృద్ధి లో తాము బాగమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.



# హైదరాబాద్ ను అలరిస్తున్న బుక్ ఫెయిర్

**– అరవింద్ 95336 87400**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 20. (ప్రజాజ్యోతి)**
ఈ సంవత్సరం 2025 హైదరాబాద్ 38వ బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుంచి 29 వరకు మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9గంటల వరకు బుక్ ఫెయిర్ నడుస్తుంది.ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు హిందీ ఇంగ్లీష్ ఉర్దూ ఇతర భాషల పుస్తకాలు లభించును గత ప్రభుత్వం నుంచి సాంస్కృతిక శాఖ సాకారంతో తెలంగాణ ఏర్పడినప్పుడు నుండి బుక్ ఫెయిర్ ఆనాటి కమిటీ సభ్యుల ద్వారా ఇది నిర్వహిస్తున్నారు,ఈ సంవత్సరం తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ రచయిత లోక కవి అందెశ్రీ ప్రాంగణం పేరు రాష్ట్ర ప్రభుత్వం అలాగే సాంస్కృతిక శాఖ బుక్ ఫెయిర్ పేరు పెట్టడం సమస్త స్థానం లోక కవి పేరు పెట్టడం,అలాగే ప్రధాన వేదిక అలిశెట్టి రజిత పుస్తకాల ఆవిష్కరణ వేదిక కొత్తపల్లి వెంకటేష్ గౌడ్,రైటర్ స్టాల్ ఎస్ వి రామారావు, మీడియా స్టాల్ స్వేచ్ఛ గార్ల పేర్లు నామకరణం చేసినారు, అలాగే శ్రమజీవుల కోసం పోరాటం చేసినా కవి రచయితలు గతంలో సుద్దాల హనుమంతు,దాశరథి, సినారే, యుద్ధనౌక గద్దర్ ఇలా ప్రాంగణం పేరు జానపదానికి,ప్రజాఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల పేర్లు పెట్టడం నేటితరం యువతకి పోరాట స్ఫూర్తిని అందిస్తుంది.

చార్మినార్ సెల్ఫ్ తో పుస్తక పండుగ

ఈ సంవత్సరం ప్రజల్ని మరియు యువతని ఆకర్షించడం కోసం సెల్ఫీ విత్ చార్మినార్ తో ప్రత్యేకమైన ఆకర్షణీయంగా ఈ పుస్తకాల పండుగ ఆహ్వానం పలుకుతుంది,

గ్రామాల్లో లైబ్రరీ కాపాడం కోసం డొనేట్ బుక్ బాక్స్ ఏర్పాటు

రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో ఉన్న లైబ్రరీ కాపాడడం కోసం అలాగే మారుమూల పల్లెలో ఉన్న యువత కోసం, బుక్ ఫేర్ నిర్వాహకులు దీన్ని ప్రత్యేకంగా గ్రామాల్లో బుక్ కల్చర్ పెంచడం కోసం గతంలో అధ్యక్షుడు మరియు కార్యదర్శి జూలూరు గౌరీశంకర్ చంద్రమోహన్ ఆనాడు ప్రత్యేకగా పుస్తకాలు సేకరించిన తర్వాత మన ఐఐటి చుక్కా రామయ్య స్వగ్రామానికి మొట్ట మొదటిసారిగా పంపిణీ చేయడం జరిగింది.

బుక్ ఫెయిర్ నేర్పిన పాఠాలు

రోజురోజుకు అభివృద్ధి పేరుతో ప్లాస్టిక్ భూతం మనల్ని వెంటాడుతూ ఉంది, దీనికి వినూత్నంగా ప్రతి సంవత్సరం ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ నిర్వాహకులు ప్లాస్టిక్ కి బదులుగా ఫ్రీ కాటన్ బ్యాగులు అందుబాటులో తీసుకురావడం, అలాగే పర్యావాన్ని కాపాడేందుకు సొసైటీలో ఆధ్వర్యంలో బ్యాగులు ఏర్పాటు చేస్తున్నారు బుక్ ఫెయిర్ అనేది విజ్ఞానంతో పాటు మన హక్కులని మన బాధ్యతల్ని నేర్పిస్తుంది అందుకే ఇదొక రీసెర్చ్ సెంటర్ గా కూడా భావించవచ్చు.

బుక్ ఫెయిర్ చరిత్ర

1986లో ప్రారంభించినారు ముందుగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ ట్రస్ట్ ఏర్పాటు దీని ముఖ్య ఏర్పాట్లు గోపాల్ రావు అలాగే ఆనాటి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ రాజేష్ ఇలా కొంతమంది రచయితలు ప్రసూనకర్తలు మేధావులు కలిసి ఏర్పాటు చేసినారు, డిజిటల్ యుగంలో స్క్రీన్ల మధ్యన ప్రజలను పుస్తకాల వైపు నడిపిస్తున్న అరుదైన ఉద్యమం హైదరాబాద్ బుక్ ఫెయిర్,

అలాగే తొలినాళ్లలో విద్యార్థులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని చరిత్ర ఉంది నిజం కాలేజ్ గ్రౌండ్ కి ( బషీర్బాగ్ ) కేంద్రంగా మొట్టమొదటిసారిగా నిర్వహించారు, అలాగే ప్రజలతో కలిసి పుస్తకం నడిచి దశ మరొక్కసారి నెక్లెస్ రోడ్ పక్కన పెట్టడం ఆ తర్వాత సామాన్య ప్రజలకు చేరువుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్కి మార్చడం జరిగింది అలాగే కొనసాగుతూనే నేటి ప్రధాన వేదిక ఆధునిక సదుపాయాలతో లక్షలాది పాఠకులను ఆకర్షిస్తున్న స్థలం మన ఎన్టీఆర్ స్టేడియం ( ఇందిరా పార్క్ ) ఇలా మనకు ప్రజలకు చేరువయ స్థలం ఏర్పాటు చేస్తూ ఉన్నారు, కలకత్తాలోని కేరళలోని బుక్ ఫెయిర్ మరియు ఎగ్జిబిషన్ కి ఒక ప్రత్యేకమైన జీవో ఇచ్చినారు ఆ రాష్ట్రాల్లో ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకి స్థలాన్ని కేటాయించారు, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన జీవో ఇచ్చి ప్రభుత్వం ఇప్పుడు సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో నడిపిస్తూ ఉంది, ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హక్కులు మన హైదరాబాద్ బుక్ ఫెయిర్ కు కూడా కల్పించాలని ఈ బుక్ ఫెయిర్ కోరుతుంది

ప్రజల వద్దకు పుస్తకం



పుస్తకం చేతిలో ఉంటే మనిషి మనసు వికసిస్తుంది, ఓపెన్ యూనివర్సిటీ లాంటిది ఈ పండుగ, ఒక సిర చుక్క లక్ష మెదడుకు కదలిక, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనేది జ్ఞాన తెలంగాణ ద్వారా ఏర్పాటు కావడం, నిజానికి చదివే కల్చర్ అనేది సాయుధ పోరాటంలో ఆనాటి కమ్యూనిస్టు నాయకులు ప్రజలకు ప్రజలకు విద్య నేర్పారు పోరాటాలు నేర్పారు, మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆనాడు ప్రపంచ తెలుగు మహాసభలు కూడా మన హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించారు అంటే భాషను అక్షరాన్ని కాపాడడం కోసం ఈ బుక్ ఫెయిర్ కూడా హయన పోసింది, మారుమూల ప్రాంత ప్రజలు కి ఆదిలాబాద్ భద్రాచలం గ్రామాల్లో ఉన్న ఈ పుస్తకం చేరాలని ఈ బుక్ ఫెయిర్ యొక్క ముఖ్య ఉద్దేశం

నేషనల్ బుక్ ట్రస్ట్ ఏర్పాటు

నేషనల్ బుక్ ట్రస్ట్ అనేది 1957 లో నెహ్రూ ప్రారంభించారు ఆనాటి ప్రధానమంత్రి ఇది భారత ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది దీని ఉద్దేశం ఏమిటంటే నెహ్రూ ఒక గొప్ప పాఠకుడు మాటల్లో పుస్తకాలు ప్రజలకు చేరితే ప్రజాస్వామ్యం బలపడుతుంది అంటారు

22 కి పైగా భారత భాషల్లో ప్రచురణ చేయడం చదువు లేని వర్గాలకు కూడా జ్ఞానాన్ని చేరేలా ప్రయత్నం జ్ఞానం ఉత్పత్తి సాధనలను ప్రజల చేతిలో పెట్టి ప్రయత్నం చేసినారు, ఈ సంస్థ భారత దేశంలో జ్ఞానం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా పుస్తకం మార్కెట్ సరుకుగా మారకుండా ప్రజాస్వామ్యం ఆలోచనలకు కార్యరూపం ఇచ్చిన సంస్థ నేషనల్ బుక్ ట్రస్ట్ 1950లో భారత దేశంలో పుస్తకాలు ఖరీదైనవి చరిత్ర శాస్త్రము ప్రపంచంలో చాలా ఉన్నా భారతీయ భాషలో లేవు ప్రచురణ రంగం ప్రైవేటు చేతుల్లో ఉండి, పుస్తకానికి దూరంగా మిగిలిపోయినాడు ఈ పరిస్థితుల్లో ప్రజలు చేతిలో ఓటు ఉన్న ఆలోచనలు లేకుండా పోయింది, అందుకోసమే ప్రజలకు పుస్తకం చేరాలని ఉద్దేశంతో ఆనాడు నేషనల్ బుక్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినారు

పుస్తకాన్ని బతికిద్దాం

పుస్తకం కన్నతల్లి పాత్రను పోషిస్తుంది, పుస్తకాలు మాట్లాడుతాయి గడిచిన దినాలను తలపోస్తాయి, పాత ప్రపంచాన్ని వెళ్లి పోయిన మనుషులను, ఇవాళనా నిన్న రేపు ప్రతి క్షణాన్ని గుర్తు చేస్తుంది ఈ పుస్తకం నేడు లోతైన విజ్ఞానం రావాలంటే చదవడం చాలా అవసరం.
నేడు ఆర్థిక అసమానతలు ఉపాధి ఒత్తిళ్లు సాంకేతిక సంఘటనలు విలువలు చేయిస్తున్నటువంటి అనేక సవాలను ఎదుర్కొంటుంది ఈ సమస్యలను అర్థం చేసుకోవాలంటే ఒక రకమైన పుస్తకాలు కాదు, విభిన్న రకాల పుస్తకాలు చదవడం అవసరం, ఈ మధ్యకాలంలో ఖమ్మం జిల్లాలో రఘునాథం పాలెం మండలంలో చీమపాడి లో అక్కడ ఉన్న ప్రజలు పెళ్లయిన తర్వాత గ్రామ గ్రంథాలయానికి నమస్కరించిన వాళ్లకు తోచిన ఆర్థిక సహకారాన్ని అందించి వెళ్తారు అక్కడ ఉన్న ప్రజలు పుట్టినరోజులు పెండ్లి రోజుల సందర్భంగా పుస్తకాలు గ్రంథాలయానికి ఇస్తారు అలా అక్కడ పుస్తకాన్ని బతికించుకుంటారు, అదేవిధంగా మనసులోని అనుభూతిని పెంచడానికి కూడా సాహిత్యం అవసరం సామాజిక శాస్త్రం పుస్తకాలు సమాజం గమ్యాన్ని అర్థం చేసుకోవాలని దారి చూపేది ఈ పుస్తకమే ఆర్థిక ఉపాధి అభివృద్ధి అంశాలపై స్పష్టత ఇస్తూ చరిత్ర సంస్కృతిని పుస్తకాలు భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నాయి రేపటి తరం కోసం ఈ పుస్తకాలను బతికిద్దాం

కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో అక్కడ కొత్తగా తీసినటువంటి పుస్తకాలు మరియు ఇతర పబ్లిక్లిష్ నుంచి వస్తున్న పుస్తకాలని రాష్ట్ర ప్రభుత్వం 500 కాపీలను కొని గ్రంథాలకు ఇవ్వడం జరుగుతుంది ఇలా మన తెలంగాణ రాష్ట్రంలో చేస్తే విజ్ఞానం తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుంది

యువతకి నిరంతరం స్ఫూర్తినిచ్చే మిత్రుడు పుస్తకం

ఒక మంచి పుస్తకాన్ని మొదటిసారి చదివితే ఒక కొత్త స్నేహితుడు సంపాదించుకున్నట్టు ఉంటుంది, మళ్లీ మళ్లీ చదివితే పాత స్నేహితుని కలిసిన ఆనందం దొరుకుతుంది, కరోనా తర్వాత గూగుల్ ఇన్స్టాగ్రామ్ వాడకం బాగా పెరిగింది ఈ తరం అంత డిజిటల్ వేదికలపై క్రియాశీలకంగా ఉంటున్నారు, అలాగే ఈ బుక్ లో ఆన్లైన్లో పుస్తకాలు చదివినప్పుడు నచ్చిన లైన్ నచ్చిన వాళ్ళకి సామాజిక మధ్య హైలెట్ చేసి ఒకరికొకరు పంపుకుంటున్నారు, యువతకు డ్రగ్స్ నివారణపై మొబైల్ వాడటం వల్ల నష్టాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు నిరంతరం పోటీ పరీక్షలతో కుస్తీపట్టే యువతరానికి ఈ పుస్తకాల పండుగ ఆలోచించే శక్తినిస్తుంది.

పుస్తకానికి ప్రజలకి వారధి ప్రభుత్వం

కొన్ని పుస్తకాలు వచ్చి చూడాలి కొన్ని పుస్తకాలు మింగేయాలి కొన్ని పుస్తకాలు నమ్మాలి కొన్ని పుస్తకాలు జీర్ణం చేసుకోవాలి
నీటి వేగవంతమైన డిజిటల్ యుగంలో సమాచారానికి కొద్దిగా లేదు కానీ ఆ సమాచారంలో లోతైన ఆలోచనత్మకమైన మానవ స్పర్శ తగ్గిపోతున్నాయి, కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొట్టి పక్షా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అభిరుచులు గ్రామాల్లో లైబ్రరీని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించారు ఒక ఇంటర్వ్యూలు అడిగితే ఇలా చెప్పాడు చేసి చూపెట్టినాడు ఈ నేపథ్యంలో పుస్తకాల ప్రదర్శన మళ్లీ ఆలోచించి అలవాటు వైపు నడిపిస్తాయి తెరల ప్రపంచం నుంచి పటాల ప్రపంచానికి తీసుకెళ్తుంది, ఇది కేవలం పుస్తకం విక్రయ కేంద్రాలు మాత్రమే కాకుండా సాహిత్యానికి ఆలోచనలకు సంభాషణలకు జీవం పోయేనున్న సాంస్కృతిక ఉద్యమాలకు అందుకే ప్రభుత్వాలు పుస్తకానికి ప్రచురణ ఖర్చులు సబ్సిడీ ఇవ్వాలి 18 శాతం ఉన్న జీఎస్టీ నుంచి వెసలు బాటు కల్పించాలి ఇలా వారధి కావాలి పుస్తకానికి.

రాజకీయ పార్టీలు పుస్తకానికి తోడు నిలవాలి

బంధువులు ఆత్మీయులు స్నేహితులు నుంచి కూడా లభించని సుఖం సంతోషం పుస్తకం నుంచి లభిస్తుంది

స్వాతంత్ర ఉద్యమంలో కూడా పుస్తకమే కీలకమైనది, జైల్లో ఉన్న భగత్ సింగ్ కూడా పుస్తకాన్ని చదువుతూ ఉంటాడు ఇతర రచనలు సంబంధించిన పుస్తకాలు చదివినాడు చనిపోయే చివరి క్షణం వరకు, సాయిధ పోరాటంలో పోరాటంలో రాత్రి బడులు పెట్టి మలిదశ తెలంగాణ పోరాటంలో పుస్తకాలు కీలకం విద్యార్థుల్ని ప్రజల్ని చైతన్యవంతులు చేయడం కూడా ఈ పుస్తకం ద్వారానే, చాలా సందర్భాల్లో తెలంగాణలో ఉన్న మేధావులు చెప్తారు అక్షరం ద్వారానే తెలంగాణ వచ్చింది, ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్తుకు ఒక కరదీపికతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్ తయారుచేసి భావితరాలకి అందజేయడం కోసం ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది, సమాచారం కోసం వచ్చిన తర్వాత పుస్తకం పట్టుకోవడం మరిచి పోన్ ద్వారానే సమాచారం దొరుకుతుందని ఒక నమ్మకంతో ఉన్నారు, రేపటి విజ్ఞాన తెలంగాణకి మీరు కూడా పుస్తకాన్ని ఆదరించాలని భవిష్యత్ తరానికి పుస్తకాన్ని పరిచయం చేయాలి మీరు.

బుక్ ఫెయిర్ విజ్ఞాన భాండాగారం
పుస్తకం చేతిలో ఉంటే మనిషి మనసు విస్తరిస్తుంది, పుస్తక ప్రదర్శనలో ఉంటే సమాజమే ఆలోచిస్తుంది, కొత్త రచయితలకు సాహిత్య ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేస్తూ, మానవులను సంక్లిష్టమైన పరిస్థితుల్లో విభిన్న రకాల పుస్తకాల చదవడంలో మనుషులను బాధ్యత గల పౌరులుగా దిద్దుతుంది.
ఈ ప్రదర్శనలో అన్ని ఒకే వేదికపై లభించడం వల్ల పాఠకుడు చదివే పరిధి విస్తరిస్తుంది, ఏకపక్ష ఆలోచనలు నిలువరించే పాఠకుడు రచయిత ప్రచురణ కర్త మధ్య సంభాషణ ఏర్పడతాయి, అన్ని వయసులో వర్గాల్లో పట్టణం అలవాటును ప్రోత్సహించడంలో కీలకం అవుతుంది, పుస్తకాలు తక్కువ ధరలకు అందుబాటులో ఉంటా ఇది విద్యార్థుల్లో ప్రజలలో ఎక్కువగా ఆకర్షణ పెంచుతుంది, డిజిటల్ యుగంలో అచ్చు పత్రాలకు ఆదరణ,అంతర్జాతీయ పబ్లిషర్స్ భాగం పంచుకుంటూనే జాతీయ స్థాయి పబ్లిషర్స్ స్టాళ్ళు ఏర్పడడం అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ తీసుకొని వెళ్తున్నారు రేపటి తరం అందించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది, రండి మనమందరం పుస్తకాల పండుగలో కలుద్దాం, కొత్తగా వచ్చిన పుస్తక పై చర్చిద్దాం మేధావులు, ఉపాధ్యాయులు, రాజకీయ యువకులు, పుస్తకాల లవర్స్ అందరం ఈసారి మళ్లీ కలుద్దాం రండి పుస్తకాల పండుగకి.

# మండలంలో మహిళ సర్పంచులు అందరు కొత్తవారే...


జ్యోతి, వెంకంపల్లి


సునంద, మాసానిపల్లి


పార్వతిబాయి, పల్లెబోగుడతండా


లక్ష్మి, ఆత్మకూర్


లక్ష్మి, ధర్మారెడ్డి


గంగమణి, రాఘవపల్లి


వర్షిణి, జానకంపల్లి


అనిత,చిన్న ఆత్మకూర్


తడకంటి అనిత, లింగంపల్లి


భాగ్యశ్రీ, మాటూరు


పద్మ, వదలపర్తి


రోజా, గోలిలింగాల

**-సర్పంచ్ పదవులతో రాజకీయ ఆరంగేట్రం**

**-ముగ్గురు ఏకగ్రీవం,తొమ్మిది మంది పోటీచేసి గెలుపు...**

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలో ఇటీవల నిర్వహించిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళలకు ప్రజలు విశేష మద్దతు పలికారు.మండలంలోని 27 గ్రామపంచాయితీలకు గాను 12 గ్రామ పంచాయితీల్లో మహిళలు సర్పంచ్ పదవుల్లో ఘన విజయం సాధించారు.ఫలితంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఎన్నికైన మహిళా సర్పంచులు అందరూ కొత్తవారే కావడం విశేషం.మొత్తం గ్రామాల్లో ఎక్కువ శాతం సర్పంచ్ స్థానాలను మహిళలే దక్కించుకుని తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.మండలంలో గెలుపొందిన మహిళ సర్పంచులు అందరు కొత్తవారే అందులో ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,తొమ్మిది మంది పోటీచేసి గెలిచినా వారు ఉన్నారు.రాజకీయ అనుభవం లేకపోయినా,గ్రామాభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయాలని ఆశిస్తున్నారు.మహిళల పాలనతో గ్రామాల్లో పారదర్శకత,అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని తెలిపారు. మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుస్తుందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో మొత్తం గ్రామాలు -27

గెలిచిన మహిళా సర్పంచుల సంఖ్య-12

## వెదజల్లే పద్ధతిలో వరి సాగు



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 20**
బీబీపేట్ మండలంలో గల మల్కాపూర్ గ్రామంలో వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్న అంబాల మల్లేష్ రైతు పొలాన్ని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏ ఈ ఓ సంతోష్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు మల్లేష్ మాట్లాడుతూ వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడం వలన రైతులకు పంట 7 నుండి 10 రోజుల ముందుగానే కోతకు వస్తుందని నారు పెంపకం, నాట్లు వేసే పని లేదు కాబట్టి సాగు ఖర్చు మిగులుతుందని తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకొని కూలీల కొరతను అధిగమించవచ్చని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో %రాజుూ% భూపాల్, సంతోష్, మల్కాపూర్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట...

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):**
సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట నిర్వహించారు.శనివారం మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామ శివారులో ఎస్ఎస్ 47వద్ద రైతులతో కలిసి విద్యుత్ సిబ్బంది వంగిన పోల్స్ సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు,లూస్ లైన్స్ సరి చేశారు.అనంతరం ఏఈ నాగరాజు మాట్లాడుతూ రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్,రైతులు పాల్గొన్నారు.



## ఎల్ఈడి లైట్ల వితరణ



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్20(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని కన్నారెడ్డి గ్రామానికి బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పేరుపల్లి సాయిబాబా ఎల్ఈడి లైట్లను వితరణ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యుత్ స్థంబాలకు వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, నూతన సర్పంచ్ సాయిలు కోరడంతో సుమారు రూ.లక్ష రూపాయల విలువ గల 30 ఎల్ఈడి లైట్ల వితరణ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.శనివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో విద్యుత్తు సరఫరా కల్పించి స్విచ్ ఆన్ చేసి లైట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రభుత్వ విప్ ను కలిసిన గజ్య నాయక్ తండ వార్డు సభ్యులు

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 20. (ప్రజాజ్యోతి)**
శనివారం గజ్యానాయక్ తండా గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తోకల కిషన్, భూక్య స్వామి, షేక్ ఎజాజ్, లకవత్ ప్రమీల, శనివారం కామారెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ని మర్యాపూర్వకంగా కలవడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షుడు పగడల బాలచంద్రం, మాజీ సర్పంచ్ భూక్య హేంజినాయక్, మాజీ కోఆప్షన్ అబ్దుల్ ఖాన్, అల్లే బ్రహ్మం, భూక్య భాస్కర్, అజీజ్, తుమ్మ శ్రీనివాస్, ఎల్లగౌడ్, అనిల్, రమేష్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన బంజారా తండా నూతన పాలకవర్గం



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్20(ప్రజాజ్యోతి)**
ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన బంజారా తండా సర్పంచ్ దారావత్ సురేష్ తో పాటు పాలకవర్గం సభ్యులు శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శాలువాలతో సన్మానించి అభినందించారు. మండలంలో కొత్త సర్పంచులు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని
గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపసర్పంచ్ పోతుల భూమయ్య, మాజీ సర్పంచ్ లింబ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరేష్,నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్ష

**ఎల్లారెడ్డి, డిసెంబర్-20(ప్రజా జ్యోతి)**
గణిత ఫోరం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల స్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో పూజా అడవిలింగల్, వంశీ మాత్మల్, శ్రీజ మోడల్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించారు.రెండోవ స్థానంలో నందిని మాచపూర్, లిహారిక అన్నసాగర్, జనాన్య ఆదర్శ పాఠశాల విద్యార్థులు మూడోవ స్థానంలో స్పందన అడవి లింగల్, అక్షరానిధి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఎల్లారెడ్డి, వైష్ణవి ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రాధనోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.వీరు ఈనెల 30న జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభా పరీక్షకు హాజరుకానున్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రామకృష్ణ, యాదయ్య, సిద్ధిరమా గౌడ్, సాయిలు, ముఖిద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సర్పంచ్ మనిషా-సంజీవ్ కు ఘన సన్మానం.

**ఆర్మూర్,డిసెంబర్:20,(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనం నందు శనివారం నూతన సర్పంచ్ పార్దేమ్ మానీషా సంజీవ్ ను నవనతపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గం,సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆర్మూర్ మండలం హరిపూర్ గ్రామం లో నూతనంగా స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సర్పంచ్ పార్దేమ్ మనిషా-సంజీవ్ అలాగే నాలుగో వార్డ్ మెంబర్ గా ఘనవిజయం సాధించిన సంజీవ్ ను పూలమాల తో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ ఒక జర్నలిస్టు ఉండి అనేక సేవలు పేదవారికి న్యాయం జరిగేలా ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను సంజీవ్ ను వారి గ్రామ ప్రజలు ఓట్లు వేసి ఘనవిజయం దక్కించినందుకు విలేకరుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళల నీ సేవలు ఇలాగే కొనసాగి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంజీవ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తమ్మే వినోద్, ఉపాధ్యక్షులు గంధం చిరంజీవి, క్యాషియర్ లిక్కీ శ్రావణ్, గౌరవాధ్యక్షులు అమృతాల శ్రావణ్, సలహాదారులు మహేష్, షికారి




శీను,సభ్యులు సాత్పుత్ శ్రీను, గణేష్ గౌడ్,ముద్రకోల వినోద్, మహిపాల్,చరణ్, బారడి గణేష్, ఏశ్వని నితీష్, బొడ్డు శ్రవణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్ష

**రెంజల్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**

రెంజల్ మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష ను మండలంలో పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పరీక్ష పత్రాలను మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు విడుదల చేశారు. ఎంఇఓ కట్టా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు గణితం లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నతమైన స్థాయి కి ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో రెంజల్ మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, పి ఆర్ టి యు రెంజల్ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, మాజి ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్,సీనియర్ గణిత ఉపాధ్యాయులు కృష్ణ, సాయికుమార్ జగదీష్ ,స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.తెలుగు మీడియం లో ప్రథమ స్థానం అర్చన జడ్పిహెచ్ఎస్ తాడిబిలోలి రెండవ స్థానం నికిత, జడ్పీహెచ్ఎస్ నీలా, మూడవ స్థానం మాధవి, జడ్పీహెచ్ఎస్ నీలా , ఇంగ్లీష్ మీడియం లో మొదటి స్థానం లో గౌతమి పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ రెంజల్, రెండవ స్థానం కృపవేణి, జెడ్ పి హెచ్ ఎస్ నీలా, మూడవ స్థానం లో ధనాశ్రీ, కేజీబీవీ రెంజల్,వీరందరూ జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు.




## సోమవారం గాంధారి లో మమ్మాయి రేణుక యాదవ్ ప్రమాణస్వీకార మహోత్సవం

**గాంధారి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో నూతన సర్పంచ్ అభ్యర్థిగా మమ్మాయి రేణుక%-%సంజీవ్ యాదవ్‌ల ప్రమాణస్వీకార మహోత్సవం సోమవారం (డిసెంబర్ 22) ఘనంగా జరగనుంది. గతంలో గాంధారి గ్రామ సర్పంచ్‌గా భర్త సంజీవ్ యాదవ్ సేవలందించగా, ఈసారి ఆయన సతీమణి రేణుక సర్పంచ్ అభ్యర్థిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా ప్రజాసేవలో అడుగుపెట్టనున్న నూతన ప్రజాప్రతినిధికి గాంధారి గ్రామ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాబోయే కాలంలో సేవలు అందించాలనే సంకల్పంతో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# బోర్గంలో బిజెపి ఆత్మీయ సమ్మేళనం.



**రెంజల్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో శనివారం రోజున మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి హాజరైయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందినటువంటి వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు యోగేష్, వినోద్, కూరెళ్ళ శ్రీధర్, రాజు, మేక సంతోష్, రాజు గౌడ్, గోపి కృష్ణ,అజయ్, లక్ష్మణ్, అశోక్, సాయి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## చదువుతోపాటు పౌష్టికాహారం ముఖ్యం



**ధర్పల్లి: డిసెంబర్/20 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈ రోజు పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దేవతి లక్ష్మీ , పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చదువులో పిల్లల పురోగతి గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న సమయంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరీక్షిం చి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడ్డ ధర్పల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది.

# సర్పంచ్ విధులు నిధులు

గ్రామ పంచాయతి పరిపాలన సక్రమంగా జరగాలంటే
1.సర్పంచ్
2.ఉప సర్పంచ్
3.వార్డు సభ్యులు 4.కార్యదర్శి
5.%ఎ=ూ
6.ఎ=ూ
%7.ఉపాద్యాయులు 8.షాకిదార్
9.లైన్ మెన్
10.%ూచీవీ
%11.హెల్పర్
12.%ఎవ్.ూంర్
13.ఎఅశ్రీశ్రీఖస్రవ జూశీశ్రీఅషెవ శీటటఅషెవతీ 14.ూజుూ ం
%15.ఐ కే పి సంఘమిత్ర %ఽ% వివో లీడర్లు
16.అంగన్ వాడి సిబ్బంది 17.యం పి టి సి
18 వాటర్ మాన్
19 రేషన్ డీలర్.

వీళ్ళంతా ప్రతిరోజు గ్రామ సచివాలయం లో సంతకాలు పెట్టి వారి విధులలోకి వెళ్ళాలి. కాని ఎన్ని గ్రామాలలో జరుగుతుంది.? వీళ్ళ ఫోన్ నెంబర్లు ఎంతమంది గ్రామస్తులకు తెలుసు? వీళ్ళంతా సచివాలయానికి ఎ టైం లో వస్తారు? ఎన్ని గ్రామ పంచాయతీలలో రిజిష్టర్ ఏర్పాటు చేశారు? వీళ్ళతో పనిఉంటే ఎక్కడ సంప్రదించాలి? సిటిజన్ పట్టిక ఏర్పాటు చేశారా? ధరఖాస్తు చేసిన ఎన్ని రోజులలో పని పూర్తి అవుతుంది.? ఇక పోతే దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలు అన్నారు.... గ్రామపరిపాలన సక్రమంగా జరుగుతుందా? ఇదేనా గ్రామపరిపాలనా? అదికారులను ప్రశ్నించండి?

